**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**జాతీయ వార్తలు**

**తేది: 19.07.2026** **సమయం:19.05 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ రోజు మోల్డోవా, ఉత్తర మాసిడోనియా, రొమేనియా దేశాల పర్యటనకు బయలుదేరారు.
2. రేపటి నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా ప్రభుత్వం ఈ రోజు అఖిలపక్ష సమావేశం నిర్వహించింది.
3. జాంజిబార్ అధ్యక్షుడు డాక్టర్ హుస్సేన్ అలీ ఈ రోజు న్యూఢిల్లీలో ఉపరాష్ట్రపతి సి. పి. రాధాకృష్ణన్ తో ద్వైపాక్షిక సంబంధాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు.
4. ఫిఫా ప్రపంచకప్ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో భాగంగా ఈ రోజు రాత్రి న్యూజెర్సీలో జరిగే అత్యంత ఆసక్తికరమైన ఫైనల్ పోరులో అర్జెంటీనా - స్పెయిన్‌తో తలపడతుంది.

.................................................................

**ద్రౌపది ముర్ము**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ రోజు మోల్డోవా, ఉత్తర మాసిడోనియా, రొమేనియా దేశాల పర్యటనకు బయలుదేరారు. ఈ మూడు యూరోపియన్ దేశాల పర్యటన ద్వారా ఆయా దేశాలతో భారత్ ద్వైపాక్షిక సంబంధాలకు మరింత ఊతం లభిస్తుందని భావిస్తున్నారు. వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతికత, ఆవిష్కరణలు, విద్య, ప్రజల మధ్య సంబంధాల విస్తరణపై ఈ పర్యటనలో ప్రధానంగా దృష్టి సారిస్తారు. ఈ పర్యటన ద్వారా మోల్డోవా, ఉత్తర మాసిడోనియా, రొమేనియాలతో భారత్ సహకారాన్ని మరింత బలోపేతం చేసుకునే అవకాశాలు ఏర్పడనున్నాయి.

......NSD

**EVE. GOVT-ALL PARTY MEET**

రేపటి నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు ముందు కేంద్ర ప్రభుత్వం ఈ రోజు పార్లమెంట్ భవన సముదాయంలో అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించింది. ఈ సమావేశానికి కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, రాజ్యసభలో సభా నాయకుడు జగత్ ప్రకాశ్ నడ్డా, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రులు అర్జున్ రామ్ మేఘ్వాల్, డాక్టర్ ఎల్. మురుగన్ పాల్గొన్నారు.

సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడుతూ కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు.... పార్లమెంట్ సమావేశాలు సజావుగా సాగేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. దేశానికి సంబంధించిన కీలక అంశాలపై నిర్మాణాత్మక చర్చలు జరగాలని అన్నారు. అంతరాయాలు సృష్టించడం కంటే అర్థవంతమైన చర్చలు జరగడం ద్వారానే ప్రజాస్వామ్యం మరింత బలోపేతం అవుతుందని కిరణ్ రిజిజు స్పష్టం చేశారు.

**BYTE : KIREN RIJIJU**

అఖిలపక్ష సమావేశం ప్రారంభమైన కొద్దిసేపటికే ప్రతిపక్షాలు సమావేశం నుంచి వాకౌట్ చేశాయి. నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎన్‌సీపీఐ)కి సమావేశంలో పాల్గొనే అవకాశం కల్పించడాన్ని నిరసిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నాయి. ఎన్‌సీపీఐ ఎన్నికల సంఘంలో నమోదైన రాజకీయ పార్టీ. ఈ పార్టీ రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసింది. ఇటీవల తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన పలువురు తిరుగుబాటు ఎంపీలు కూడా ఈ పార్టీలో చేరారు. ప్రభుత్వం అన్ని రాజకీయ పార్టీలతో సంప్రదింపులు జరుపుతుందని, ఏ రాజకీయ పార్టీకి ఉన్న హక్కులను ప్రభుత్వం హరించదని కిరెన్ రిజిజు తెలిపారు.

.....NSD

**JOSHI-GEOTHERMAL WELLS**

దేశంలోనే తొలి జియోథర్మల్ విద్యుత్ ప్రాజెక్టు ఏర్పాటుకు కీలక ముందడుగు పడిందని కేంద్ర నూతన, పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు. లద్దాఖ్ లోని పుగా లోయలో దేశంలోనే తొలిసారిగా జియోథర్మల్ బావులను విజయవంతంగా ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. వీటి ఆధారంగా దేశంలో మొట్టమొదటి ఒక మెగావాట్ సామర్థ్యంతో కూడిన జియోథర్మల్ విద్యుత్ ప్రాజెక్టును అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు.

.....NSD

**EVE.VP-ZANZIBAR PREZ**

జాంజిబార్ అధ్యక్షుడు, విప్లవ మండలి ఛైర్మన్ డాక్టర్ హుస్సేన్ అలీ ఈ రోజు న్యూఢిల్లీలో ఉపరాష్ట్రపతి సి. పి. రాధాకృష్ణన్‌ను కలిశారు. జాంజిబార్ - టాంజానియాలోని స్వయం ప్రతిపత్తి కలిగిన ప్రాంతం. దీనికి ప్రత్యేక రాజ్యాంగం, అధ్యక్షుడు, ప్రతినిధుల సభ, జాతీయ పతాకం ఉన్నాయి. ఈ సందర్భంగా ఇరువురు నాయకులు భారత్–టాంజానియా ద్వైపాక్షిక సంబంధాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. అలాగే భవిష్యత్‌లో పరస్పర సహకారాన్ని మరింత విస్తరించే అవకాశాలపై చర్చించారు.

భారత్–టాంజానియా మధ్య కొనసాగుతున్న బలమైన భాగస్వామ్యంతో పాటు, శతాబ్దాల నాటి సముద్ర వాణిజ్య, సాంస్కృతిక, ప్రజల మధ్య ఉన్న అనుబంధాల ఆధారంగా భారత్‌కు జాంజిబార్‌తో ఉన్న ప్రత్యేక సంబంధాలను ఈ సమావేశం మరోసారి బలపరిచిందని రాధాకృష్ణన్ పేర్కొన్నారు. వాణిజ్యం, పెట్టుబడులు, అభివృద్ధి భాగస్వామ్యం, పర్యాటకం, బ్లూ ఎకానమీ, విద్య, సాంకేతికత, బహుపాక్షిక వేదికల్లో సహకారాన్ని మరింత బలోపేతం చేసే మార్గాలపై ఇరువురు నాయకులు అభిప్రాయాలు పంచుకున్నారు. ప్రాధాన్య రంగాల్లో సహకారాన్ని మరింత విస్తరించడం ద్వారా టాంజానియా, జాంజిబార్‌ల అభివృద్ధి లక్ష్యాల సాధనలో భాగస్వామిగా కొనసాగేందుకు భారత్ కట్టుబడి ఉందని ఉపరాష్ట్రపతి పునరుద్ఘాటించారు.

.....NSD

గోవాలోని తలైగావ్ నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ రెవెన్యూ మంత్రి జెన్నిఫర్ మోన్సెరేట్ దీర్ఘకాల అనారోగ్యంతో కన్నుమూశారు. కొంతకాలంగా ఆమె క్యాన్సర్ వ్యాధితో పోరాడుతున్నారు. ఆమె ప్రస్తుత రెవెన్యూ మంత్రి అతనాసియో మోన్సెరేట్ సతీమణి.

.....NSD

ఒడిశా తీర ప్రాంతంలో 160 కిలోమీటర్లకు పైగా పొడవైన రామేశ్వర్–పారాదీప్ హైవేను కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ అభివృద్ధి చేయనుంది. ఈ ప్రాజెక్టుకు 8 వేల కోట్లరూపాయలకు పైగా వ్యయం కానుంది. ఈ హైవే ఖుర్దా, పూరీ, కేంద్రాపడా, జగత్‌సింగ్‌పూర్ జిల్లాల మీదుగా సాగుతుంది. రాష్ట్ర తీర ప్రాంతంలోని ముఖ్యమైన సాంస్కృతిక, ఆధ్యాత్మిక, పర్యాటక, ఆర్థిక కేంద్రాల మధ్య మెరుగైన రవాణా అనుసంధానాన్ని కల్పించనుంది.

ఈ ప్రాజెక్టు ద్వారా రహదారి మౌలిక సదుపాయాలు మరింత అభివృద్ధి చెందడంతో పాటు, పర్యాటక రంగం, ఆర్థిక కార్యకలాపాలు గణనీయంగా పెరుగుతాయని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ తెలిపింది. ఒడిశా తీర ప్రాంత అభివృద్ధిలో ఈ హైవే - కీలక పాత్ర పోషించి, ప్రాంతీయ ఆర్థిక వృద్ధికి ఊతమిస్తుందని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

.....NSD

**PM- PV SINDHU**

జపాన్ ఓపెన్ 2026 మహిళల సింగిల్స్ టైటిల్‌ను గెలుచుకున్న పి.వి. సింధుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. సామాజిక మాధ్యమంలో చేసిన పోస్టులో ప్రధానమంత్రి, ఈ విజయాన్ని భారత బ్యాడ్మింటన్ చరిత్రలో ఒక గొప్ప ఘట్టంగా అభివర్ణించారు. టోర్నమెంట్ అంతటా సింధు చూపించిన పట్టుదల, అసాధారణ ప్రతిభ స్పష్టంగా కనిపించాయని ఆయన పేర్కొన్నారు.

.....NSD

భారత్- ఇంగ్లాండ్ జట్ల మధ్య జరుగుతున్న మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా మూడవ వన్డే మ్యాచ్ - లండన్‌లోని లార్డ్స్ మైదానంలో జరుగుతోంది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లాండ్ జట్టు, కడపటి సమాచారం అందే సమయానికి 47 ఓవర్లలో 3 వికెట్ నష్టానికి 325 పరుగులు చేసింది.

భారత జట్టు తుది పదకొండు మంది ఆటగాళ్లలో మూడు మార్పులు చేసింది. కేఎల్ రాహుల్, అర్ష్ దీప్ సింగ్, పేసర్ - ప్రిన్స్ యాదవ్‌లను జట్టులోకి తీసుకుంది. మోకాలి గాయం కారణంగా జస్‌ప్రీత్ బుమ్రా ఈ మ్యాచ్‌కు దూరమయ్యారు. ఇటీవల కన్నుమూసిన వెస్టిండీస్ దిగ్గజ ఆల్‌రౌండర్ - సర్ గార్ఫీల్డ్ సోబర్స్ కు నివాళిగా ఇరు జట్ల ఆటగాళ్లు నల్ల బ్యాడ్జీలు ధరించి, ఒక నిమిషం పాటు మౌనం పాటించారు.

.....NSD

**EVE. FIFA WORLD CUP**

ఫిఫా ప్రపంచకప్ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో అత్యంత ఆసక్తికరమైన ఫైనల్ పోరుకు రంగం సిద్ధమైంది. డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనా జట్టు ఈ రోజు రాత్రి న్యూజెర్సీలో స్పెయిన్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం రాత్రి 12 గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుంది.

ఫిఫా ప్రపంచకప్ చరిత్రలో అత్యంత విజయవంతమైన జట్లలో అర్జెంటీనా ఒకటి. ఆ జట్టు ఇప్పటివరకు మూడు సార్లు ప్రపంచకప్ టైటిల్‌ను గెలుచుకుంది. 1958, 1962లో బ్రెజిల్ తర్వాత వరుసగా ప్రపంచకప్ టైటిల్‌ను కాపాడుకున్న తొలి జట్టుగా నిలవాలని మెస్సీ నేతృత్వంలోని అర్జెంటీనా లక్ష్యంగా పెట్టుకుంది. మరోవైపు, 2010 తర్వాత రెండోసారి ఫిఫా ప్రపంచకప్ ట్రోఫీని కైవసం చేసుకోవాలని స్పెయిన్ జట్టు ఉత్సాహంగా ఉంది.

.....NSD

**SANJIO EP-I 19-07-2026**

**EVE.VP-ZANZIBAR PREZ**

President of Zanzibar and Chairman of the Revolutionary Council, Dr. Hussein Ali Mwinyi met Vice President C P Radhakrishnan in New Delhi today. Zanzibar is the semi-autonomous region of Tanzania. It has its own Constitution, President, House of Representatives and Flag. During their meeting, they reviewed the full spectrum of India-Tanzania relations and explored new avenues for future collaboration.

**The Vice President, in a social media post, said that the meeting reaffirmed the enduring India-Tanzania partnership and the special relationship India shares with Zanzibar, rooted in centuries-old maritime, cultural and people-to-people ties. They discussed ways to further strengthen cooperation in trade, investment, development partnership, tourism, the blue economy, education, technology and multilateral engagement. Mr. Radhakrishnan also The Vice-President reiterated India's commitment to partnering with Tanzania and Zanzibar in advancing shared development aspirations through enhanced cooperation across priority sectors.**

**President Mwinyi expressed his delight at visiting the IIT Madras campus in Chennai and appreciated India's support in establishing the IIT Madras Zanzibar Campus, a landmark initiative in bilateral educational cooperation, as well as India's assistance for water projects, Indian Council for Cultural Relations scholarships and the Indian Technical and Economic Cooperation training programme.**

External Affairs Minister, Dr. S. Jaishankar also called on President Mwinyi this morning. The Zanzibar President is currently on a four-day official visit to India at the invitation of the Vice President C P Radhakrishnan. He is accompanied by his spouse and a high-level delegation comprising of Ministers and senior officials.

According to the Ministry of External Affairs, India and Tanzania, as partners in the Global South, share long-standing, close ties of friendship and cooperation across a wide range of sectors. The Ministry said that this

visit is expected to provide fresh impetus to further strengthening bilateral relations for mutual benefit.

**<<<>>> PRIYA/1452**

**SANJIO DP-I 19-07-2026**
**JOSHI-GEOTHERMAL WELLS**

New and Renewable Energy Minister Pralhad Joshi has noted that India has commissioned its first-ever geothermal wells at Puga Valley, Ladakh, paving the way for the country's first 1 MW geothermal power project. In a social media post, Mr Joshi said that drilled one thousand metres deep at an altitude of over 14 thousand feet, these wells mark a major step towards harnessing the Earth's natural heat for sustainable, round-the-clock Clean Energy. Mr Joshi added that this breakthrough strengthens the country’s Renewable Energy ambitions and supports the vision of a Net Zero and carbon-neutral future.

**<<<>>> PRIYA/1418**

**SWATI EP-I 19.07.2026**
**EVE. GOVT-ALL PARTY MEET**

The Government today convened an all-party meeting at Parliament House Annexe ahead of the Monsoon Session of the Parliament beginning tomorrow. The meeting was chaired by Defence Minister Rajnath Singh. Union Parliamentary Affairs Minister Kiren Rijiju and Leader of the House in Rajya Sabha Jagat Prakash Nadda, Ministers of State for Parliamentary Affairs Arjun Ram Meghwal and Dr L Murugan were also present in the meeting.

Speaking to media after the meeting, Mr Rijiju urged all political parties to ensure the smooth functioning of Parliament and engage in constructive discussions on key issues. He stressed that meaningful debate, rather than disruptions, is essential for strengthening democracy.

**(BYTE : KIREN RIJIJU)**

Earlier, just after the meeting began, opposition parties staged a symbolic walkout from the meeting over the participation of Nationalist Citizens Party of India (NCPI). The NCPI is a registered party that has participated in state assembly elections, and recently, several rebel Trinamool Congress MPs have joined it. Talking to media, TMC MP Mahua

Moitra said that the entire opposition parties including Congress, Samajwadi Party, DMK, JMM, Trinamool Congress, and Aam Aadmi Party have walked out from the meeting. She also alleged that NCPI is not a recognized parliamentary party.

**(BYTE : MAHUA MOITRA)**

Deputy Leader of the Opposition in Rajya Sabha Pramod Tiwari described the walkout as a symbolic boycott against the NCPI being invited to the meeting.

However, after registering their protest, the opposition members are attending the meeting.

On symbolic walkout by opposition parties, Mr Rijiju said, it should not be viewed as a boycott of the entire day's proceedings, it was symbolic. He said, government discusses matters with all political parties and it cannot deprive any party of their rights.

**(BYTE : KIREN RIJIJU)**

NCPI leader Sudip Bandyopadhyay slammed opposition parties for their protest during all party meeting. He said, in NDA, now NCPI is second largest party.

**<><>AKSHIT/ANUPAM/SAKLEN/1504**

**TRIPTI EP-I 19.07.2026**

**PM- PV SINDHU**

Prime Minister Narendra Modi has congratulated PV Sindhu on winning women's singles title of the Japan Open 2026. In a social media post, he described the win as a historic feat for Indian badminton. Prime Minister Modi said, her determination and exceptional skills were on full display throughout the tournament. Mr. Modi stated, Sindhu is the first Indian to attain this title, and her accomplishment is significant. He added that her victory will motivate numerous young athletes throughout the nation to participate and excel.

**<><>AMAN/1627**

**TRIPTI EP-II 19.07.2026**

**EVE. FIFA WORLD CUP**

Football's grandest stage is set for a blockbuster finale of the FIFA Worlc Cup as defending champions Argentina take on Spain at New Jersey tonight. The match kicks off 12.30 a.m. IST. Argentina is one of the most successful teams in FIFA World Cup history, having won the title three times. Messi's team will be looking to become the first team to successfully defend the FIFA World Cup title after Brazil in 1958 and 1962. On the other hand, Spain will be aiming to lift their second FIFA World Cup trophy after 2010They lifted their first trophy on home soil in 1978, followed by 1986 and 2022. This will be Argentina and Spain's only second encounter in the FIFA World Cup history after 1966, when they met at the group stage. Argentina had secured a 2-1 victory in that match.

**RUPESH/NET/1728**

President Droupadi Murmu embarked on a three-nation visit to Moldova, North Macedonia, and Romania today. The visit to the three European countries is expected to provide fresh momentum to India’s bilateral ties with the three countries, with a focus on expanding cooperation in trade, investment, technology, innovation, education and people-to-people exchanges.

**<><><>**

The Ministry of Road Transport and Highways will develop over 160-kilometre-long Rameshwar-Paradeep Highway along Odisha's coast at a cost of over eight thousand crore rupees. It will pass through Khurda, Puri, Kendrapada and Jagatsinghpur districts, providing seamless connectivity between key cultural, religious, tourism and economic destinations along the state's coastline. The Ministry said, the project will transform Odisha's coastal region by improving road infrastructure and boosting tourism and economic activity.

**<><><>**

Goa’s Taleigao MLA and former Revenue Minister Jennifer Monserrate has passed away after a prolonged illness. She had been battling cancer for some time. She was the wife of Revenue Minister Atanasio Monserrate.

**<><><>**

The series-deciding third ODI between India and England is being played at Lord’s in London. Electing to bat first, England were 211 for 01 in 33.4 overs, when reports last came in.

India made three changes to their playing 11, bringing in KL Rahul, Arshdeep Singh and pacer Prince Yadav. Fast bowler Jasprit Bumrah missed the match due to a knee injury.

Players from both the team were wearing black armbands and observed a minute's silence to honor the legendary West Indies all-rounder Sir Garfield Sobers who recently passed away.

**<><><>**

**AND THAT IS THE END OF THIS NEWS BULLETIN.**